# 40 రోజులలో సంఖ్యా శాస్త్రము నేర్చుకోనండి

మోహన్ పబ్లికేషన్స్, రాజమహేంద్రవరము




B.V. రామన్ జ్యోతిష గ్రంధాల తెలుగు అనువాదకులు

- దైవజ్ఞరత్న శ్రీ పుచ్చా శ్రీనివాసరావు

M.A.,(JYO)

# పరిచయం

1

యథాశిఖ మయూరాణాం
నాగానాం మణయో యథా।
తత్వద్వేదాంగ శాస్త్రాణాం
గణితం మూర్ధని స్థితిం ॥

నెమళ్ళకు శిఖ, పాములకు మణులవలె వేదాంగ శాస్త్రములన్నిటిలోను గణితం ఉన్నత స్థానంలో ఉందని చెప్పబడింది.

ఈ ప్రపంచమంతా గణిత సూత్రములకు అనుగుణంగా నడుస్తుంది. భూభ్రమణ పరిభ్రమణాలు, గ్రహ నక్షత్రగమనములు,చంద్ర వృద్ధి క్షయములు మాసములు, ఋతువులు,దివారాత్రాల వంటి కాలమానాలు, నదీ నదాలప్రవాహాలు,జీవుల జరామరణాలు,మానవ జీవితంలో ఏర్పడే వివిధ మార్పులు, ఇవన్ని కాలానుగుణంగా గణిత సూత్రములకు అనుగుణంగా జరుగుతున్నాయి. ఆధునికతకు చిహ్నంగా చెప్పబడే ఏ టెక్నాలజీని పరిశీలించినా అన్ని గణిత సూత్రములకు అనుగుణంగానే జరుగుతున్నాయని చెప్పడంలో సందేహం లేదు.

ఇంతవరకు ఎందుకు?మానవ పరిణామం ప్రారంభమైననాటి నుండి ఏదోకవిధంగా గణితం అవసరం కలుగుతూనేఉందని చెప్పవచ్చును. అందుకే గణిత ప్రాధాన్యం

గ్రహించిన మహర్షులు తమ మనోనేత్రాలతో దాని విశ్వరూపాన్ని దర్శించి, చక్కని గణితసూత్రముల మధ్య వేదమంత్రాలను భద్రపరిచారు.

ఉదాహరణకు ఋగ్వేదంలో 10,580 ఋక్కులు,1,59,826 శబ్దములు,4,32,000అక్షరములున్నాయని పేర్కొన్నారు.వేదాలను పలికే విధానం గణిత సూత్రములకు అనుగుణంగా ఉన్నదని వేరే చెప్పనక్కరలేదు. అధర్వణ వేదపు చివరి భాగములో అనేక గణిత సమస్యలు చర్చించబడ్డాయి. తరువాత కాలంలో వేదగణితమని ప్రత్యేక గ్రంథమే రూపొందింది. India's Contribution to the World is Zeroఅని పాశ్చాత్య గణిత పండితులు పేర్కొంటారు.

వేదాలలో గణిత సూత్రములు అనే దానికి ప్రతీకగా దేవ్యారాధనలో ముఖ్యమైన శ్రీచక్రాన్ని పేర్కొనవచ్చును. సర్వదేవతా నిలయమైన శ్రీ విరాట్ రూపం శ్రీచక్రంలో భాసిస్తుంది. ఇందు చెప్పబడిన గణితసూత్రములు ఆధునిక గణితసూత్రముల స్థాయికంటే ఉన్నతంగా ఉన్నాయి.

శ్రీ చక్రాన్ని చూస్తే అందులోని త్రిభుజాలు,వృత్తాలు,అర్ధవృత్తాలు చతురస్రాలు, చతుర్భుజాలు కనిపిస్తాయి. వాటి అమరిక ఖచ్చితమైన గణిత సూత్రములకు అనుగుణంగా ఉన్నదని నిరూపించబడింది.

**బిందు త్రికోణ వసుకోణ దశారయుగ్మం**
**మన్వ స్రనాగ దశషోడశ సంయుతారాం**
**వృత్త త్రయంచ ధరణిసదన త్రయంచ**
**శ్రీ చక్ర రాజముదితం పరదేవతాయః!!**

శ్రీ చక్రంలోమధ్యలో బిందువు ఉంటుంది. ఆ పైన త్రికోణము ఉంటుంది. ఆపైన అష్టకోణము, ఆపైన రెండు దశకోణములు ఉంటాయి. ఆ పైన 14కోణాలు, ఆపై అష్టాదశ (18) యుగ్మము, ఆపై షోడశ దశ కమలము, దానిచుట్టి మూడువృత్తాలు, దాని చుట్టి చతురశ్రాకార ద్వారాలతో శ్రీ చక్రం ఉజ్వలంగా ప్రకాశిస్తూ ఉంటుంది. దీనిని గురించి చర్చించుకుంటే ప్రత్యేకంగా ఒక గ్రంథమే తయారవుతుంది.

ఇది చాలు భారతీయ గణిత శాస్త్రస్వరూపాన్ని గురించి తెలియ చేయడానికి. ఈ గణిత శాస్త్రమునుండే జ్యోతిశ్శాస్త్రం పుట్టింది.ఈ జ్యోతి శ్శాస్త్రఉపాంగంగా సంఖ్యాశాస్త్రము సృష్టించబడింది.గ్రహములకు కాలమునకు, సంఖ్యలకు పరస్పర సంబంధము కల్పించి ఫల నిర్దేశన కావించిందే "సంఖ్యాశాస్త్రము".

మానవశరీరంలో నవ రంధ్రాలు చెప్పబడ్డాయి.ప్రపంచంలోని

భూమి అంతా నవఖండాలు. ఈ భూమిని పరిభ్రమించి తిరిగేవి నవగ్రహాలు. ఈ నవగ్రహాలను సూచించే సంఖ్యలు **9.** అందువల్ల **9**సంఖ్యలకు గ్రహము లకు గల సంబంధాన్ని గుర్తించి ఈ సంఖ్యాశాస్త్రం చెప్పబడింది. అయితే ప్రఖ్యాత హస్త రేఖా నిపుణడు కీరో దీనిని మరింతగా అభివృద్ధి చేయడంతో పాశ్చాత్యదేశాలలో మరింతగా అభివృద్ధి చెందింది.

ఇక పాశ్చాత్యా దేశాలలో పరిశీలిస్తే గ్రీకులు, ఛాల్డియన్లు, హెబ్రూదేశస్తులు భారతీయులతో సమానంగా గణిత జ్యోతిష శాస్త్రములలో ఖ్యాతి గడించారు. ఇటీవల కాలంలో అందరు సంఖ్యాశాస్త్రంపై మక్కువ చూపిస్తుండం గమనించదగిన విషయము. సినీనటులు, వ్యాపారప్రముఖులు రాజకీయనాయకులు సంఖ్యా శాస్త్రము ఆధారంగా తమ భవిష్యత్తును నిర్దేశించుకుంటున్నారు. ఉదాహరణకు కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంచి శ్రీ యడ్యూరప్ప పేరును కొంచెం మార్పు చేసుకోవడం ద్వారా ముఖ్యమంత్రి పీఠం పొందడం జరిగింది. దీనిని దృష్టిలో పెట్టుకుని ఈ సంఖ్యాశాస్త్రమును పేర్కొనడం జరిగింది.

ఈ రచనలో అనేక విషయాలను ఒక క్రమ పద్ధతిలో కూర్చడం జరిగింది. అదే విధంగా వివిధ సంఖ్యాశాస్త్ర నిపుణులచే చెప్పబడిన పద్ధతుల ను ఇందు తెలియచేయడం జరిగింది. ఎవ్వరికి నచ్చిన పద్ధతిని వారు పాటించవచ్చును.

సంఖ్యాశాస్త్రములో ఇంకా అనేక విషయాలు చెప్పబడ్డాయి. వీటిని అన్నిటిని ఇక్కడ పేర్కోవడం అసాధ్యము. సాధరణంగా అందరికి ఆసక్తిని కలిగించే విషయాలను మాత్రమే ఇక్కడ వివరించడం జరిగింది.

ఈ రచనలో నేను పరిశీలించిన అనేక ఆంగ్ల గ్రంథాలను చివరి పుటలో పేర్కొవడం జరిగింది. ఆసక్తి కలిగిన వారు వాటిని పరిశీలించ వచ్చును. నా పూర్వ రచనలను ఆదరించినట్లే ఈ అంకెల్లో అదృష్టము అనబడే **40**రోజులలో సంఖ్యాశాస్త్రం నేర్చుకోండిని ఆదరిస్తారని తలుస్తున్నాను.

పుచ్ఛా శ్రీనివాసరావు

విజయవాడ
౦౨.౦౨.౦౨

# 2

# సంఖ్యాశాస్త్రం ఎలా ఉపయోగిస్తుంది?

ఇంతవరకు సంఖ్యల గురించిన ఉద్దేశాలు, ప్రయోజనము ఏ విధంగా ఉపయోగపడిందనే విషయాలను పరిశీలించాం.ఇపుడు సంఖ్యా శాస్త్రమును ఎలా వాడుకో వచ్చో పరిశీలిద్దాం.

సాధరణంగా అందరికి ఈ క్రింద చెప్పబడిన సందేహాలు ఏర్పడతాయి.

1. How Can i benefit from Numerology?

సంఖ్యాశాస్త్రం నాకు ఏ విధంగా మేలు చేకూరుస్తుంది?

ఇంతకు ముందు చెప్పుకున్నట్లు ఈ ప్రపంచంలోని ప్రతి అంశం గణిత సూత్రములకు ఆధారంగా నడుస్తోంది. ఈ క్రమంలో భవిష్యత్తును సరియైన విధంగా రూపొందించుకోవ డానికి రాబోయే కాలం ఏ విధంగా ఉండబోతుందనే విషయాన్ని, మానసిక స్థితిని సంఖ్యాశాస్త్రం వివరిస్తుంది.

2. What Information do I need to do my Chart?

సంఖ్యాశాస్త్రం తెలియడానికి ఏ వివరాలు కావాలి?

సంఖ్యా శాస్త్రం ప్రకారం ఫలితాలు తెలియడానకి పుట్టిన తేది, నెల, సంవత్సరము కావలసి ఉంటాయి.

పేరును బట్టి కొన్ని ఫలితాలను తెలుసుకోవచ్చును.

3. Can Numerology Predict health problems, Financial difficilties, Accidents and other potential Problems?

సంఖ్యాశాస్త్రం ఆరోగ్యము, ఆర్థిక పరిస్థితులు, ప్రమాదములవంటి విషయాలను సమస్యలను తెలియచేస్తుందా?

సంఖ్యాశాస్త్రం అనుసరించి ఆరోగ్యము, రాబోయే వ్యాధులు, ప్రమాదము లను, ఆర్థిక విషయములను గురించి తెలుసుకోవడం ద్వాగా ముందు జాగ్రర్తలు తీసుకోవచ్చును.

4. Are Certain numbers better than others?

కొందరికి కొన్ని సంఖ్యలు ఇతర సంఖ్యలకంటే అనుకూలంగా ఉంటాయా?

ఆయా వ్యక్తులకు సంబంధించిన సంఖ్యా వివరములు, వాటికి సంబంధించిన గ్రహములకు మధ్య సంబంధం అనుసరించి అనుకూలత, ప్రతికూలత వంటి అంశాలు ఉంటాయి.

6. What is the phylosophy behind numerlogy?

ఈ సంఖ్యాశాస్త్రమునకు ఆధారమేమిటి?

ముందర అధ్యాయములో చెప్పుకున్నట్లు ఈ ప్రపంచాన్ని నడిపించే అంశమే అంకె. సమస్త శాస్త్రములు సంఖ్యాశాస్త్రంతో ముడిపడి ఉన్నవే. అందువలన సంఖ్యాశాస్త్రం సంపూర్ణశాస్త్రంగా చెప్ప వచ్చుననడంలో సందేహం లేదు.

ఇక రాబోయే అధ్యాయములలో పై ప్రశ్నలన్నిటికి సమాధానాలు వివరంగా చూడవచ్చును.

సంఖ్యాశాస్త్రవేత్తలు ఈ శాస్త్రాన్ని అనేక పద్ధతులలో ఉపయోగిస్తారు. వాటిలో ప్రధానమైనవి రెండు రకములు. అవి.

1. జననతేది. (పుట్టిన తేది, నెల, సంవత్సరము ఆధారంగా)
2. నామక్షరములలో అక్షరములకు చెప్పబడిన సంఖ్యల విలువల మొత్తాన్ని బట్టి .

వీటిలో జననతేది అనుసరించి నిర్ణయించేప్పుడు అదృష్ట సంఖ్య, కాస్మిక్ సంఖ్య, జీవితసంఖ్య, వ్యక్తిత్వ సంఖ్య మొ.న అనేక రకములైన పద్ధతులలో నిర్ణయిస్తారు. వీటి ఆధారంగా దిన, మాస, సంవత్సర, జీవిత ఫలితాలు విచారణ చేస్తారు. వీటిలో కొన్నిటిని రాబోయే అధ్యాయాలలో పరిశీలిద్దాం.

## రూలింగ్ నెంబరు

వ్యక్తి జాతకంలో రూలింగ్ నెంబరు అత్యంత ముఖ్యమైన పాత్ర వహిస్తుంది. జీవితంలోని ప్రతి సంఘటనపై ఈ సంఖ్య పాత్ర విశేషంగా ఉంటుంది.

ఉదాహరణకు. **28-5-1966**లో పుట్టిన ఒక జాతకునికి జననతేదీ అయిన **28** రూలింగ్ సంఖ్య అవుతుంది. ఈ **28**ను ఏక సంఖ్యగా మారిస్తే **2 + 8 = 10= 1** రూలింగ్ సంఖ్య అవుతుంది. ఇదే అదృష్ట సంఖ్య అవుతుంది. వీరికి **1** సమిష్టి సంఖ్యగా వచ్చిన ఇతర తేదిలైన **1, 10, 19, 28** తేదీలు అదృష్ట సంఖ్యలు అవుతాయి. **1** రూలింగ్ సంఖ్యగా ఉన్న ఒక వ్యక్తి ముఖ్యమైన వ్యక్తిని కలవదలిస్తే వారికి పైన చెప్పిన ఏ తేదీలలో ఏ తేదియైనా అనుకూలంగా ఉంటుంది. అలాగే మరేదైనా వ్యవహారం చేయదలసివస్తే ఈ తేదీలు ముఖ్యమైనవనే చెప్పవచ్చును.

ఇదే విధంగా సమిష్టి సంఖ్య **1**గా వచ్చే **1,10,19,28,37,46,55,64, 73**సంవత్సరములలో ముఖ్యమైన సంఘటనలు జరుగుతాయి. విద్య,ఉద్యోగము, వివాహం, సంతానం వంటి సంఘటనలలో ఈ సంవత్సరములు ప్రధానమైన పాత్ర వహిస్తాయి.

## అదృష్ట సంఖ్య

దీనినే "ఫేట్ నెంబర్" అంటారు. దీనినే "Number of Destiny" అంటారు. దీనిని తెలుసుకోవడానికి జననతేది సంఖ్యను, మాస సంఖ్యను, సంవత్సర సంఖ్యను కలిపితే అది అదృష్ట సంఖ్య అవుతుంది.

ఉదాహరణకు **28-5-1966**కు అదృష్ట సంఖ్య నిర్ణయించవలసి వస్తే **2+8+5+1+9+6+6 = 37** దీనిని ఏక సంఖ్యగా మారిస్తే **3+7 =10 = 1** అదృష్ట సంఖ్య అవుతుంది.

ఇంకా అనేక రకములైన పద్ధతులు చెప్పబడ్డాయి. వాటిని రాబోయే అధ్యాయ ములలో చూడవచ్చును.

## పేరుకు సంఖ్యాశాస్త్రమునకు గల సంబంధం

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
|---|---|---|---|---|---|---|---|---|
| A | B | C | D | E | F | G | H | I |
| J | K | L | M | N | O | P | Q | R |
| S | T | U | V | W | X | Y | Z | |

ప్రఖ్యాత సంఖ్యా శాస్త్రవేత హాన్స్ డికాజ్ (Hans Decoz)పైన తెలియచేసిన పద్ధతిని అనుసరించి ఫలితాలను వివరించడం జరిగింది. వర్ణమాలలో ప్రతి అక్షరానికి చెప్పబడిన సంఖ్యను కలిపగా వచ్చిన సమిష్ఠి సంఖ్యను ప్రధాన సంఖ్యగా మార్చాలి. ఇదే నామాక్షర సంఖ్య అవుతుంది. అయితే ప్రధానంగా ఇంగ్లీషు భాషలో చెప్పబడిన **26** అక్షరాలకు చెప్పబడిన సంఖ్యలలో అనేక బేధాభిప్రాయాలు కనిపిస్తున్నాయి. ఎక్కువగా ఏ **1**, బి **2**, సి**3** ఇలా ఐకు **9** వస్తుంది. అక్కడనుండి ఇవే సంఖ్యలు తిరిగి ఏర్పడతాయి. వాటిని ఈ క్రింద పట్టిలో చూడవచ్చును.

ఈ పట్టికనే ఎక్కువగా ఉపయోగిస్తుండగా ఇందులో మరికొన్ని మార్పులతో మిగిలిన వారు ఉపయోగిస్తుంటారు. వీటిలో ప్రధానమైనది యూనిట్ పద్ధతి. ఇందులో ఇంగ్లీషు అక్షరాలకు చెప్పబడిన సంఖ్యకు ప్రభావితం చేసే గ్రహాన్ని పరిశీలించవచ్చును.

| అక్షరం | సంఖ్య | ప్రభావితం చేసే గ్రహం |
|---|---|---|
| A I J O Y | **1** | రవి (ఋణం) |
| B C K R | 2 | చంద్ర (ధనం) |
| GLS | 3 | గురుడు |
| DMT | 4 | రవి (ధనం) |
| EN | 5 | బుధుడు |
| UVW | 6 | శుక్రుడు |
| OXZ | 7 | చంద్ర (ఋణం) |
| H F P | 8 | శని |
| Th Ts Tz | 9 | కుజుడు |

ఈ పట్టికనే చిన్న చిన్న మార్పులతో ఈ క్రింద సూచించే పట్టికలో చూపిన విధంగా వాడుతుండడం గమనించవచ్చును.

| అక్షరం | సంఖ్య | ప్రభావితం చేసే గ్రహం |
|---|---|---|
| A I J O Y | **1** | రవి |
| BKR | 2 | చంద్ర |
| CGLS | 3 | గురుడు |
| DMT | 4 | రాహువు |
| HENX | 5 | బుధుడు |
| UVW | 6 | శుక్రుడు |

| | | |
|---|---|---|
| OZ | 7 | కేతువు |
| F P | 8 | శని |
| లేదు | 9 | కుజుడు |

## హెబ్రూ పద్ధతి

ఇక ఇటీవల కాలంలో ప్రముఖంగా వినిపిస్తున్న మరొక ముఖ్యమైన పద్ధతి హెబ్రూ పద్ధతి. ఈ భాషలో అక్షరాలు ఆంగ్ల అక్షరాల వలె ఉండడంతో ఇది ప్రాచుర్యం పొందింది. ఈ పద్ధతిలో ప్రత్యేకత పరిశీలిస్తే ఇందులోని ప్రతి అక్షరానికి సంఖ్యతో పాటు గ్రహములు రాశులలో ఏదో ఒకటి ఆధిపత్యం కలిగి ఉంటుంది.

| హెబ్రూ అక్షరం | ఆంగ్ల అక్షరం | సంఖ్య | గ్రహము రాశి |
|---|---|---|---|
| Alpeh | A | 1 | బుధుడు |
| Beth | B | 2 | కన్య |
| Gimel | G | 3 | తుల |
| Daelth | D | 4 | వృశ్చికం |
| He | E | 5 | గురు |
| Vau | V U W | 6 | శుక్ర |
| Zain | Z | 7 | ధనస్సు |
| Cheth | H | 8 | మకరం |
| Teth | Th | 9 | కుంభం |
| Jod | I J Y | 10 | యురేనస్ |
| Caph | C K | 11 | నెప్ట్యూన్ |
| Lamed | L | 12 | మీనం |
| Mem | M | 13 | మేషం |
| Nun | N | 14 | వృషభం |
| Sameck | X | 15 | శని |
| Ayin | O | 16 | కుజ |
| Pe | F P | 17 | మిధునం |
| Tzaddi | Ts Tz | 18 | కర్కాటకం |
| Quoph | Q | 19 | సింహం |
| Resh | R | 20 | చంద్ర |
| Shin | S | 21 | రవి |
| Tau | T | 22 | భూమి |

ఫోనోటిక్ పద్ధతి– ఈ పద్ధతిలో ఆంగ్ల అక్షరాలు పలికే పద్ధతిని అనుసరించి విలువలు చెప్పబడ్డాయి. ఈ విలువలు గ్రహవిలువల ఆధారంగా నిర్ణయించబడినట్లు సెఫెరియల్ తన కబలా అనే రచనలో తెలియచేసారు. దానిని అనుసరించి ఆంగ్ల నామాక్షర సంఖ్యలు ఈ విధంగా చెప్పబడ్డాయి.

| **అక్షరం** | **సంఖ్య** |
|---|---|
| A, E, Y or I(long) | 1 |
| B, K, R, PP, G(hard), O(Short), Q, X | 2 |
| J, G(Soft), Sh, L | 3 |
| D, M, T | 4 |
| N | 5 |
| U, OO, V, W, S | 6 |
| Z, O(Intial) | 7 |
| P, PH, F, H(aspirate), Ch(hard) | 8 |
| Th, Tz | 9 |

ఈ సంఖ్యాశాస్త్రం ప్రధానంగా పాశ్చాత్య దేశాలలో ప్రాముఖ్యత చెంది ఉండడంతో ఆయా దేశాలలో ఇంగ్లీషు అక్షరాలకు మాత్రమే వివిధ రకములైన విలువలు చెప్పబడ్డాయి. వీటన్నిటిలోను మొట్టమొదట పట్టికలో చూపిన దానిని ఎటువంటి సందేహం లేకుండా ఉపయోగించుకోవచ్చును. అదే విధంగా మూడవ పట్టికలో పేర్కొన్న విధంగాను నామాక్షర సంఖ్యలను ఉపయోగించవచ్చును.

ఉదాహరణకు : Akula Ramachandra Rao అనే పేరుకు నామాక్షర సంఖ్యను పరిశీలిస్తే

A K U L A
1 2 3 3 1 = 10
R A M A C H A N D R A
9 1 4 1 3 8 1 5 4 9 1 = 46
R A O
9 1 6 = 16
------

72 = 7+2= 9

**ఆకుల రామచంద్రరావు అనే పేరు వారి నామ సంఖ్య 9 అవుతుంది.**

**ఇక రెండవ పద్ధతిలో పరిశీలిస్తే**

A K U L A

1 2 6 3 1 = 13

R A M A C H A N D R A

2 1 4 1 3 5 1 5 4 2 1 = 29

R A O

2 1 7 = 10

------

52 = 5+2= 7 **అవుతుంది.**

**ఈ విధంగా నామక్షర సంఖ్యలను బట్టి నామ సంఖ్యలను నిర్ణయించ వలసి ఉంటుంది. జనన తేది సంఖ్యకు లేదా అదృష్ట సంఖ్యకు నామసంఖ్యతో మిత్ర త్వము ఉన్న అన్ని విధాలుగా బాగుంటుంది. ఒకవేళ మిత్రత్వము లేనపుడు పేరులో ఒక అక్షరము చేర్చడం లేదా స్పెలింగ్‌లో మార్పు చేయడం ద్వారా అదృష్ట సంఖ్యగా మార్చుకునే అవకాశము ఉంటుందని సంఖ్యాశాస్త్రవేత్తలు తెలియచేస్తూంటారు.**

**వివిధ సంఖ్యలు అదృష్ట సంఖ్యలు అయినపుడు వాటి ఫలితాలు ఎలా ఉంటాయో రాబోయే అధ్యాయంలో పరిశీలిద్దాం.**

# సంఖ్యలను గురించి కొన్ని వివరములు

## 3

సంఖ్యా శాస్త్రం అనుసరించి వ్యక్తిత్వ విచారణ చేసేప్పుడు ఆ సంఖ్య మరియు ఆ సంఖ్యకు అధిపతియైన గ్రహలక్షణాలు అనుసరించి కొట్టచ్చే విధంగా కనిపించే ప్రధానమైన లక్షణాలు కొన్ని ఉంటాయి. వీటిని అనుసరించి స్థూలంగా వ్యక్తిత్వాన్ని అంచనా వేసే అవకాశముంటుంది. వాటిని పరిశీలిద్దాం.

సం. ఫలితము

1. The Leader, The Independent

ఆత్మ విశ్వాసం, ఆత్మ గౌరవం, స్థిరత్వం, విచక్షణ.

2 The Follower, The Gentle

సంబంధములు, అనుసరణ, భావోద్వేగము.

3. The Friendly, Childern, Expression

విస్తారం, వృద్ధి, మేధస్సు, విజయం,ప్రకటన

4. The Worker, Down to Earth

ఆస్తులు, ఋణములు, భౌతికవాదం, అనుభవం

5. Freedom Lover, Attractive to Opposite Sex

హేతువు, నైతిక విలువలు, ప్రయాణం, వ్యాపారం.

6. Home & Health, The Lover of Beauty

సహాయము, వివాహము, సానుభూతి, కళలు.

7. The Loner, The Deep Thinker

సరితూకం, ఒప్పందములు, సభలు, బేరసారాలు, నిర్ధిష్ట విషయంపై జ్ఞానం

8. The Lower of Power, The Lover of Money

పునర్నిర్మాణం, మరణం, నష్టం, నాశనం.

9. The Humanitarian, The Teacher

కష్టం, శక్తి, కోపతాపములు, పోరాటం.

వివిధ సంఖ్యలకు మిత్ర శత్రు సంఖ్యలు మరియు గ్రహములు

గ్రహములకు సంఖ్యలకు అవినాభావ సంబంధం ఉందని శాస్త్రీయంగా నిరూపణ అయ్యింది. అందువల్ల నవ గ్రహములకు వివిధ సంఖ్యలు చెప్పబడ్డాయి. జననతేదీకి చెందిన గ్రహ ప్రభావం ఆ వ్యక్తులపై విశేషంగా ఉంటుంది. ఏ సంఖ్యకు ఏ గ్రహము చెప్పబడింది, ఆ సంఖ్య మిత్ర, శత్రు సంఖ్యలను ఈ క్రింద పట్టికలో పరిశీలించవచ్చును.

ఇక్కడ అనేక మత బేధాలు కనిపిస్తున్నాయి. పాశ్చాత్యదేశాలలో 4కు వరుణుని, 7కు ఇంద్రుని పేర్కొంటే భారతదేశంలో రాహు కేతువులను పేర్కొన్నారు. అలాగే మిత్రత్వ శత్రుత్వ సంఖ్యల విషయంలోను తేడా కనిపిస్తున్నాయి. వాటిని ఈ దిగువ పరిశీలించ వచ్చును.

**జన్మ సంఖ్యకు మిత్ర, సమ, శత్రు సంఖ్యలు**

| జన్మ | మిత్రసంఖ్యలు | సమసంఖ్యలు | శత్రు సంఖ్యలు |
|---|---|---|---|
| **1** | **2,3,7,9,4** | **5** | **6,8** |
| **2** | **1,4,7** | **3,5,6,8,9** | **-** |
| **3** | **1,2,4,7,9** | **8** | **5,6** |
| **4** | **2,3,7,9,1** | **5** | **6,8** |
| **5** | **1,4,6** | **3,8,9** | **2,7** |
| **6** | **5,8** | **3,9** | **1,2,4,7** |
| **7** | **1,2,4** | **3,5,6,8,9** | **-** |
| **8** | **6,5** | **3** | **1,2,4,7,9** |
| **9** | **1,2,3,4,7** | **6,8** | **5** |

## పాశ్చాత్య పద్ధతిలో చెప్పబడిన మిత్ర, శత్రు సంఖ్యలు

| సంఖ్య | గ్రహం | మిత్ర సంఖ్యలు | శత్రు సంఖ్యలు |
|---|---|---|---|
| 1 | రవి | 1, 3, 4, 5, 7, 9 | 2, 6, 8 |
| 2 | చంద్ర | 2, 4, 6, 9 | 1, 3, 5, 7, 8 |
| 3 | గురు | 1,3,5,6,7,8,9 | 2,4 |
| 4. | వరుణ | 1,2,4,5,7,8,9 | 3,6 |
| 5 | బుధ | 1,3,4,5,7,8 | 2,6,9 |
| 6 | శుక్ర | 2, 3, 6, 9 | 1, 4, 5, 7, 8 |
| 7 | ఇంద్ర | 1,3,4,5,7,8,9 | 2,6 |
| 8 | శని | 3,4,5,7,8 | 1,2,6,9 |
| 9 | కుజ | 1,2,3,4,6,7,9 | 5,8 |

## యూనిట్ పద్ధతిలో చెప్పబడిన మిత్రత్వ, శత్రుత్వములు

సెఫెరియల్ తన కబలా అనే రచనలో యూనిట్ పద్ధతిలో దీనిని గురించి వివరంగా తెలియచేసారు. వాటిని పరిశీలించండి.

ప్రతి సంఖ్యకు అనుకూలంగా స్పందించే (Vibrate), సంఖ్యను ఆ సంఖ్యచే ఆకర్షించే (Attracts)సంఖ్యలను, విభేదించే (Disagree) సంఖ్యలను, తటస్థంగా లేదా ఉదాసీనంగా (Passive) ఉండే సంఖ్యలు అనే క్రమంలో చెప్పబడింది. వీటిని ఈ క్రింద పట్టికలో పరిశీలించవచ్చును.

| సంఖ్య | స్పందించేవి | ఆకర్షించేవి | విభేదించేవి | ఉదాసీనమైనవి |
|---|---|---|---|---|
| 1 | 9 | 4 | 8,6,7 | 2,3,5 |
| 2 | 8 | 7,9 | 5 | 1,3,4,6 |
| 3 | 7 | 5,6,9 | 4.8 | 1,2 |
| 4 | 6 | 1,8 | 3,5 | 2,7,9 |
| 5 | 5 | 3 | 2,4 | 1,6,7,8,9 |
| 6 | 4 | 3,9 | 1,8 | 2,5,7 |
| 7 | 3 | 2 | 1,9 | 4,5,6,8 |
| 8 | 2 | 1,4 | 3,6 | 5,7,9 |
| 9 | 1 | 2,3,6 | 7 | 4,5,8 |

వీటికి వివరణ

1. స్పందించే (Vibrate)సంఖ్యల మధ్య విశేషమైన పరస్పర ఆకర్షణ ఉండడంతో

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/40+Rojulalo+Sankhya+Sastramu+Nerchukonandi**

* * *